ప్రతిభ ఆధారంగా శిక్షణ ఇవ్వాలి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కార్పొరేటర్ రవి, వడుప్సా నాయకులు

కరీమాబాద్, ఏప్రిల్ 1: విద్యార్థుల్లో ప్రతిభ ఆధారంగా శిక్షణ ఇవ్వాలని కార్పొరేటర్ మరుపల్ల రవి, వడుప్సా నాయకుడు తాళ్ల మల్లేశం అన్నారు. కరీమాబాద్‌లోని న్యూ కౌటిల్యాస్ (ఎస్‌ఏ) కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం రెండు రోజులుగా ఆట, పాటలతో సాగింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల వ్యవస్థాపకులు కోడం సురేందర్, ప్రిన్సిపాల్ కోడం సబిత పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీని కలిసిన గౌడ సంఘం నాయకులు

మండ వెంకన్నను శాలువాతో సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

కరీమాబాద్, ఏప్రిల్ 1: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును ఉర్సు, కరీమాబాద్ గౌడ సంఘం నాయకులు సోమవారం మాజీ కార్పొరేటర్ బత్తిని వసుంధర ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ-1 చైర్మన్ మండ వెంకన్న, ఉర్సు కరీమాబాద్ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని హరి, డైరెక్టర్లు నాగపురి సంజయ్‌బాబు, బత్తిని రాజు, బత్తిని అఖిల్, మాజీ కార్పొరేటర్‌లు నాగపురి కల్పన, నాగపురి వెంకటేశ్వర్లు, నాయకులు నాగపురి భిక్షపతి, కన్నె రవి, నాగపురి కుమార్, గొడిశాల వెంకన్న, నాగపురి రాజు పాల్గొన్నారు.

క్రైస్తవ సంఘాల బలోపేతానికి కృషి చేస్తా..

కాజీపేట ఏప్రిల్ 1 : ఉమ్మడి వరంగల్‌లోని క్రైస్తవ సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని ట్రైసిటీ క్రిష్టియన్ ఫెలోషిప్(టీసీఎఫ్) అధ్యక్షుడు రెవరెండ్ జాన్ మార్కండేయ అన్నారు. కాజీపేటలో ఆయన సోమవారం మాట్లాడుతూ త్రినగరిలో 40 ఏండ్ల నేపథ్యం కలిగిన క్రైస్తవ సంస్థ టీసీఎఫ్‌కు నూతన అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్సన్ రాజ్, ఐజాక్, కురియన్, జోసఫ్ ప్రభాకర్, స్వర్జన్ రాజ్, విద్యాకర్ పాల్ తదితరులు కమిటీ ఏర్పాటులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేద్దాం

సీపీ అంబర్ కిశోర్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, ఏప్రిల్ 1 : సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. సోమవారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఈస్ట్ జోన్ పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల విచారణను వెంటనే పూర్తి చేయాలని, కేసుల్లో నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నేరస్తులకు తగిన శిక్షపడేలా దర్యాప్తు చేయాలన్నారు. గంజాయి, లైంగికదాడుల కేసుల్లో నాన్ బెయిలబుల్ వారెంట్లు వేసి నిందితులను కోర్టులో హాజరుపర్చాలన్నారు. కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలు రాత్రి 10 గంటలు దాటితే మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఏసీపీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలన్నారు. సమావేశంలో డీసీపీలు రవీందర్, బారి, ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ శుభం నాగ్ పాల్గొన్నారు. కాగా, మామునూరులోని పోలీసు శిక్షణ కళాశాలను సీపీ సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న 306మంది ఏఆర్ మహిళా పోలీసులతో మాట్లాడారు. సీపీ వెంట పీటీసీ ఇన్‌చార్జి, అడిషనల్ ఎస్పీ రాగ్యానాయక్, అసిస్టెంట్ కమాండెంట్ రాజేశ్, అనిల్ ఉన్నారు. అలాగే, హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, సిబ్బందిని సీపీ సన్మానించారు. కార్యక్రమంలో డీసీపీ బారి, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, ఏసీపీలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన అవసరం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఆర్‌వో, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 1 : ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలని ఏఆర్‌వో, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ఎల్‌బీ కళాశాలలో తూర్పు నియోజవర్గ పీవో, ఏపీవోల శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీవో, ఏపీవోలకు సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనీని అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, జేపీ బాలకృష్ణ, తహసీల్దార్లు నాగేశ్వర్‌రావు, ఇక్బాల్, మాస్టర్ ట్రైనీలు సందీప్ కుమార్, కృష్ణ, కనకయ్య, వాసు, నాగరాజు, శ్రావణ్‌కుమార్, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నర్సంపేట రూరల్, ఏప్రిల్ 1: ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులే కీలకమని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఆమె నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి ఆధ్వర్యంలో బిట్స్ కళాశాలలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్ ప్రిసైడింగ్ (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏపీవో) అధికారులకు మూడు రోజుల శిక్షణ శిబిరం జరిగింది. తొలిరోజు పాల్గొని ఆమె మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సిబ్బంది సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్‌ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. రెండు, మూడు దశల్లో శిక్షణ ఇస్తామన్నారు. పీవోలకు సెక్టార్ అధికారులు పూర్తి సహకారం అందించాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.

కేసీఆర్‌ను కలిసిన సంపత్

కేసీఆర్‌తో మండల యూత్ నాయకుడు సంపత్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

వేలేరు, ఏప్రిల్ 1 : బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను వేలేరు మండల కేంద్రానికి చెందిన యూత్ నాయకుడు ఇట్టబోయిన సంపత్ మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో కేసీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 1 : తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ ఐదో డివిజన్‌లోని దాసరివాడ ప్రాంతంలో కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

గ్రామీణ క్రీడలను విజయవంతం చేయాలి

పర్వతగిరి, ఏప్రిల్ 1 : ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ గ్రామీణ క్రీడోత్సవాలు ఈనెల 5, 6, 7 తేదీల్లో మండలంలోని వడ్లకొండలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ.20,116, ద్వితీయ బహుమతి రూ.15,116, తృతీయ బహుమతి రూ.10,116, చతుర్థ బహుమతి రూ.8,116 అందించనున్నట్లు వివరించారు. క్రీడా కమిటీ అధ్యక్షుడు మంద రాము, గౌరవ అధ్యక్షుడు చెడబాక రాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వల్లందాసు రమేశ్, క్రీడా కమిటీ ఉపాధ్యక్షుడు వీ కుమారస్వామి, అంబేద్కర్ సంఘం కార్యదర్శి రాజ్‌కుమార్, వల్లందాసు వెంకన్న పాల్గొన్నారు.

మహిళ నేత్రాల సేకరణ

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 1: ఓ మహిళ అనారోగ్యంతో మృతిచెందగా నేత్రాలను కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు సేకరించారు. వరంగల్ జిల్లా శిరంగి రాజారాం తోట (ఎస్‌ఆర్‌ఆర్ తోట) ప్రాంతానికి చెందిన సిరిపురపు కనకమ్మ(70) అనారోగ్యంతో ఎంజీఎం దవాఖానలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందింది. దీంతో తెలంగాణ నేత్ర, అవయవ, శరీరదాతల అసోసియేషన్ అధ్యక్షుడు కొండ్రెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు.

ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్‌డీవో

వర్ధన్నపేట, ఏప్రిల్ 1: మండలంలోని ఇల్లంద పెద్దచెరువులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను వరంగల్ డీఆర్‌డీవో కౌసల్యాదేవి సోమవారం పరిశీలించారు. చెరువులో పూడికతీత పనులను చూసి కూలీలకు పలు సూచనలు చేశారు. ఎండలు తీవ్రమవుతున్నందున కూలీలు ఉదయాన్నే వచ్చి మధ్యాహ్నం వరకే పూర్తి చేయాలని సూచించారు. ఎంపిక చేసిన పనులను ఈవేసవిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా పనులు చేసే చోట వసతులు కల్పించాలని సూచించారు. ఏపీవో నాగేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది కూలీలు ఉన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT HANAMKONDA
TRANSFER O.P. NO. 2 OF 2024
BETWEEN :
Veerabathini Bhaktha Pochana ...Petitioner
And
Godishala Vijender and others ...Respondents
To,
THE RESPONDENTS No: 2 and 5
R-2) Godishala Nishathi W/o, G.Vijender, Age: 33 Years, Occu: House wife, R/o: H.No: 1-7-1063,Postal Quarters, Subedari, Hanamkonda City and District.
R-5) Ganta Ramakrishna Reddy S/o Malla Reddy, Age: 45 Years, Occu: Business, R/o H.No: 3-10-132, Reddy Colony, Hanamkonda City & District.
Please take notice that the Petitioner was filed the above Transfer O.P against you addressees in spite of sending notice through court the same is avoided by you addressees and the Hon'ble court ordered to issue paper notice to serve the notice to you addressees the above case is posted on dt: 15-04-2024 and you addressees appear before the Hon'ble court at 10.30 A.M. either in person or through advocate if you addressees fails to appear before the Hon'ble court will pass orders against you as per law.
// By order of the court //
Sd/- K. LAKSHMAN SAGAR
ADVOCATE-WARANGAL
ADVOCATE FOR THE PETITIONER

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT HANAMKONDA
TRANSFER O.P. NO. 3 OF 2024
BETWEEN :
Veerabathini Bhaktha Pochana ...Petitioner
And
Godishala Vijender and others ...Respondents
To,
THE RESPONDENTS No: 2 and 5
R-2) Godishala Nishathi W/o, G.Vijender, Age: 33 Years, Occu: House wife, R/o: H.No: 1-7-1063,Postal Quarters, Subedari, Hanamkonda City and District.
R-5) Ganta Ramakrishna Reddy S/o Malla Reddy, Age: 45 Years, Occu: Business, R/o H.No: 3-10-132, Reddy Colony, Hanamkonda City & District.
Please take notice that the Petitioner was filed the above Transfer O.P against you addressees in spite of sending notice through court the same is avoided by you addressees and the Hon'ble court ordered to issue paper notice to serve the notice to you addressees the above case is posted on dt: 15-04-2024 and you addressees appear before the Hon'ble court at 10.30 A.M. either in person or through advocate if you addressees fails to appear before the Hon'ble court will pass orders against you as per law.
// By order of the court //
Sd/- K. LAKSHMAN SAGAR
ADVOCATE-WARANGAL
ADVOCATE FOR THE PETITIONER

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, THIRUNAHARI SATYANARAYANA (New Name) previously called SATHYANARAYNA (Old Name) R/o H.No. 35-2-2, Gopalapuram, Opp: Grampanchayathi Office, Hanamkonda, Bheemaram (Rural), Po: KC Colony, Warangal Urban Dist-506015, TS india.
NTW-000

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★మెడికల్ షాప్ Boys/ ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్ర: GUARDIAN HOSPITAL, ములుగు 'X' రోడ్, WGL. 12 to 2pm.
NTW-369

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

కెనాల్‌లో సుధీర్ మృతదేహం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 1: వరంగల్ ములుగు రోడ్డు సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకిన వ్యక్తి మృతదేహం సోమవారం లభ్యమైంది. హనుమకొండ పెద్దమ్మగడ్డకు చెందిన పులుమారి సుధీర్ మార్చి 30న ఇంటి నుంచి కారు డ్రైవింగ్ చేసేందుకు వెళ్లి కెనాల్‌లో దూకిన విషయం విధితమే. మూడు రోజులుగా అతడి కోసం గాలించారు. సోమవారం మృతదేహం లభించినట్లు మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు.

ర్యాష్‌గా డ్రైవింగ్ చేసిన ఇద్దరిపై నాన్ బెయిలబుల్ కేసు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 1: టూవీలర్‌ను రోడ్లపై విచ్చలవిడిగా డ్రైవింగ్ చేస్తూ.. రైజింగ్, స్టంట్‌లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇద్దరిపై పోలీసులు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములుగు క్రాస్ రోడ్డు వద్ద నయీంనగర్‌కు చెందిన సాయి విఘ్నేశ్, మేకల అనుదీప్ పల్సర్ బండిపై హల్‌చల్ చేస్తూ డ్రైవింగ్ చేసినట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వీడియో చూసి సీసీఎస్ పోలీసులు సోమవారం వీరిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు వివరించారు.

భూ కబ్జాదారుల అరెస్ట్

నయీంనగర్, ఏప్రిల్ 1 : నలుగురు భూకబ్జాదారులను సోమవారం అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు కేయూసీ ఎస్‌ఐ దేవేందర్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. జనవరిలో పారుపాటి శ్రీదేవి, మరో ఆరుగురు వ్యక్తులు కోమటిపల్లి శివారులోని సర్వేనంబర్ 537లో 2009లో భూమిని కొన్నారు. అందులో ప్లాట్స్ నంబర్లవారీగా ఇంటి పర్మిషన్ తీసుకొని ఒకరిద్దరు రూములు కట్టుకొని 15ఏండ్లుగా కబ్జాలో ఉన్నారు. గత ఏడాది శివ ప్రసాద్ అనే వ్యక్తి ప్లాట్ల కబ్జాకు యత్నించగా అతడిపై కేసు నమోదైంది. ఆరు నెలల క్రితం శివప్రసాద్ ద్వారా హైదరాబాద్‌లోని బోయినపల్లికి చెందిన ఘట్టమనేని సతీష్ చంద్ర, వరంగల్‌కు చెందిన కర్నె వేణు, కారం ప్రభాకర్, కొడకండ్లకు చెందిన జీ నరేశ్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అదే సర్వే నంబర్లలోని ప్లాట్ ఓనర్లను బెదిరించి ప్లాట్‌లో బేస్మెంట్ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ప్లాట్లను చదును చేసి చుట్టూ కాంపౌండ్ నిర్మించి కొత్తగా ప్లాట్లు చేసి అమేందుకు ప్రయత్నం చేయగా వారిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిని భూకబ్జాదారులుగా గుర్తించి రౌడీషీట్లు ఓపెన్ చేశారు.

వెంకట్‌తండాలో గుప్తనిధుల కోసం తవ్వకాలు



గుప్తనిధుల కోసం తవ్విన ఆనవాలు

నెక్కొండ, ఏప్రిల్ 1: మండలంలోని వెంకట్‌తండా గంగమ్మగుడి ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. గంగమ్మతల్లికి పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు చేసిన తర్వాత తవ్వకాలు చేసినట్లు తండావాసులు చెబుతున్నారు. గతంలోనూ ఈ ప్రాంతంలో గుప్తనిధులకోసం తవ్వకాలు జరిగాయని పేర్కొన్నారు.

బెల్టు షాపుపై దాడులు

ఆత్మకూరు, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలో గౌని రమేశ్ కిరాణా షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం మేరకు సోమవారం దాడులు చేసి రూ.30 వేల విలువైన బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు. రమేశ్‌పై కేసు నమోదు చేశామన్నారు. బెల్ట్ షాపులు నడిపిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ క్రాంతికుమార్ హెచ్చరించారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలి

పర్వతగిరి, ఏప్రిల్ 1: రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని ఎస్సై జీ వెంకన్న సూచించారు. సోమవారం మండల పోలీసుస్టేషన్‌లో పలువురికి కౌన్సెలింగ్ నిర్వహించి మాట్లాడారు. సమాజంలో మంచి ప్రవర్తనతో ఉంటే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు.

కడియం శ్రీహరి దళిత ద్రోహి : అరూరి రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్

కాశీబుగ్గ, ఏప్రిల్ 1: వరంగల్ జిల్లాలో మాదిగ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు గెలువకుండా అడ్డుకున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దళిత ద్రోహి అని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. సోమవారం ఓసిటీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడియం టీడీపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లో చేరి ఎస్సీ రిజర్వేషన్ ద్వారా పోటీ చేసి మాదిగలను రాజకీయంగా ఎదగకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వర్ధన్నపేటలో తన ఓటమికి శ్రీహరి కుట్రే కారణమని ఆరోపించారు. దళిత ద్రోహి కడియంకు ప్రజలే ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.

వరంగల్‌లో విజయం సాధిస్తాం..

వరంగల్ : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీకి కంచుకోట అని, 1984 చరిత్రను తిరగరాస్తామని బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. సోమవారం పశ్చిమ నియోజకర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం హంటర్ రోడ్డులోని వేద బాంక్వెట్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకుపోవాలన్నారు. సమావేశంలో ప్రభారి మురళీధర్ గౌడ్, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు పాల్గొన్నారు.

బీజేపీలో వెట్టిచాకిరీ చేశా..

- నేను వరంగల్ బిడ్డనే..
- ప్రజాశాంతి పార్టీ టికెట్‌పై పోటీ చేస్తా..
- సినీ నటుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబుమోహన్

మాట్లాడుతున్న బాబుమోహన్

వరంగల్, ఏప్రిల్ 1 : బీజేపీ తనను అవమానించిందని, డీ గ్రేడ్ నాయకుడని తనను కించపరిచారని, ఆ పార్టీలో వెట్టిచాకిరీ చేశానని సినీ నటుడు, ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బాబుమోహన్ అన్నారు. సోమవారం నగరంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను వరంగల్ జిల్లా బిడ్డనే అని అన్నారు. తన బాల్యమంతా వరంగల్‌లోనే గడిచిందన్నారు. పుట్టిన జిల్లాకు సేవ చేయడానికే ప్రజాశాంతి పార్టీ టికెట్‌పై వరంగల్ ఎంపీగా పోటీ చేస్తున్నానని చెప్పారు. పార్టీ మారుతున్నానని కొందరు ప్రచారం చేస్తూ ఛీప్ పాలిటిక్స్ చేస్తున్నారని మండి పడ్డారు. వరంగల్ ఎంపీగా గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య, హాస్టళ్ల వసతి కేఏ పాల్ అందిస్తున్నారన్నారు. వరంగల్ ప్రజలు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆత్మకూరు/దామెర/ధర్మసాగర్/వేలేరు/చెన్నారావుపేట/ పర్వతగిరి, ఏప్రిల్ 1 : ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలతోపాటు ధర్మసాగర్ ఫీడర్ పరిధి ఎస్సీ కాలనీ, ఉనికిచర్ల, దేవునూర్, ధర్మాపురం ఫీడర్ పరిధి మల్లక్‌పల్లె, రాయగూడెం ఫీడర్ పరిధిలోని కాశిగూడెం, నారాయణగిరి ఫీడర్ పరిధిలోని ముప్పారం, దేవునూర్ సగం గ్రామాల్లో మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈలు తెలిపారు. అలాగే, దామెర విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సింగరాజుపల్లి, ఓగ్లాపూర్‌లో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు, ల్యాదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపురం, ఓగ్లాపూర్, దమ్మన్నపేట తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లితో పాటు వేలేరు సబ్‌స్టేషన్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి సబ్‌స్టేషన్ పరిధితోపాటు, పర్వతగిరి మండలం చౌటపెల్లి సబ్‌స్టేషన్ పరిధి చౌటపెల్లి, కొంకపాక, సోమారం, జమాల్‌పురం, గుంటూరుపల్లి గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తెలిపారు.

4న జడ్పీ సర్వసభ్య సమావేశం

వరంగల్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 4న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో రాంరెడ్డి వెల్లడించారు. ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య, సహకార, మార్కెటింగ్ శాఖ, ప్రజాపంపిణీ వ్యవస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఇందిరాక్రాంతి పథం, ఉపాధి హామీ పథకం, వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన పనుల ప్రగతిపై, పారిశుధ్యం, దవాఖానలు, కుటుంబ సంక్షేమ శాఖ, రాజీవ్ విద్యామిషన్ కార్యక్రమాలు, గ్రామ పంచాయతీల పన్నుల వసూళ్లు, పలు శాఖల ద్వారా చేపట్టిన పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించనున్నట్లు వివరించారు. జడ్పీ పరిధి ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వశాఖల అధికారులకు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

రైల్వే లైన్ సర్వేను అడ్డుకున్న రైతులు

ఆందోళన చేస్తున్న రైతులు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 1 : కాజీపేట నుంచి కరీంనగర్ వరకు నూతనంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రైల్వే లైన్ సర్వే పనులను సోమవారం మండలంలోని దండేపల్లి రైతులు అడ్డుకున్నారు. హసన్‌పర్తి స్టేషన్ దాటిన తర్వాత దండేపల్లి శివారు మీదుగా కరీంనగర్ వరకు రైలు నడిపేందుకు అధికారులు సర్వే చేస్తున్నారు. ఇందులో భాగంగా సాయిల్ టెస్టింగ్ కోసం పలువురు అధికారులు వచ్చారు. విషయం తెలుసుకున్న రైతులు సుమారు 40మంది అక్కడికి చేరుకొని తమ పొలాల మీదుగా రైల్వే లైన్ వేయొద్దని అన్నారు. తమ భూములు పోతే ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచే లైన్ వేయాలని చూస్తే ఆందోళన చేస్తామన్నారు. దీంతో అధికారులు వెనుతిరిగారు. రాష్ట్ర, కేంద్ర మంత్రులు కలుగజేసుకొని తమ భూములను కాపాడాలని రైతులు కోరారు.

కాంగ్రెస్ వరంగల్ అభ్యర్థిగా కావ్య

వరంగల్ : వరంగల్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్యను ఆ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం ప్రకటన జారీ చేశారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

కమలాపూర్, ఏప్రిల్ 1 : మండల కేంద్రానికి చెందిన పత్తిపాక శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడి కుటుంబానికి మండల ఫొటోగ్రాఫర్ల సంఘం రూ.లక్షా30వేలు, 1998-99 బ్యాచ్ పదోతరగతి స్నేహితులు రూ.70వేల ఆర్థికసాయం సోమవారం అందజేశారు. ఫొటోగ్రాఫర్ల సంఘం మండలాధ్యక్షుడు ప్రతాప్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, శ్యాం, సతీశ్, నాగేందర్, రాజేందర్, రమేశ్, ప్రకాశ్, పదోతరగతి స్నేహితులు రాజేందర్, రమేశ్‌గౌడ్, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, రాజు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవాలి

భీమదేవరపల్లి, ఏప్రిల్ 1 : పంట నష్టపోతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మద్దతు ధర రావడం లేదన్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దొంగల కొమురయ్య, మాచర్ల కుమార్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, అంబీరు కవిత పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

గిర్మాజీపేట, ఏప్రిల్ 1: ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆరుగురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి పట్టుకొని బాధితులకు సోమవారం సీఐ మచ్చ శివకుమార్ అందజేశారు. సీఐ మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే ముందుగా మీ సేవలో దరఖాస్తు చేసుకొని, సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.

నేడు పబ్లిక్‌గార్డెన్‌లో 'ఆటిజం'పై అవగాహన

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 1 : మల్లికాంబ మనోవికాస కేంద్రం ఆధ్వర్యంలో నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో మంగళవారం ఆటిజంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రమా తెలిపారు. ప్రస్తుతం చాలామంది పిల్లలు మేథో సంబంధ సమస్యలకు గురవుతున్నారని, చురుగ్గా ఉండకపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం వంటి లక్షణాలను ఆటిజం అంటారన్నారు. ఉదయం 10 నుంచి 5 గంటల వరకు జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.



హనుమకొండ చౌరస్తా : మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఖిలావరంగల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 1 : వేసవిలో నీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రాంతాలు, జిల్లాల్లో తాగునీటి సరఫరా, నిర్వహణపై కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా, అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అధికారులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షించాలన్నారు. ప్రజలు వడగాడ్పుల బారిన పడకుండా షేడ్ నెట్లు, చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ రాజయ్య, శ్రీనివాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టరేట్‌లో..

ఖిలావరంగల్ : వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోస్టర్‌ను వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ పీ ప్రావీణ్య ఆవిష్కరించారు. రెండు నెలల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎంహెచ్‌వో వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాలరావు, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గీసుగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వర్ధన్నపేట: ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీవో కౌసల్యాదేవి

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఏప్రిల్ 1 : వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గీసుగొండ మండలంలోని ఊకల్ రైతు సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి ప్రారంభించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డులో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉషాదయాళ్‌తో కలిసి వరంగల్ డీఆర్‌డీవో పీడీ కౌసల్యాదేవి ప్రారంభించారు. అలాగే, ఎల్కతుర్తి మండలం దండేపల్లి, సూరారం, ఎల్కతుర్తి, బావుపేట గ్రామాల్లో ఐకేపీ, ఎల్కతుర్తి సహకార సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఐకేపీ డీపీఎం ప్రకాశ్, ఎంపీడీవో విజయ్‌కుమార్ ప్రారంభించారు. అలాగే, దామెర మండలం సింగరాజుపల్లిలో డీపీఎం దాస్, నడికూడలో ఏవో శ్రీనివాస్, ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట సొసైటీ పరిధి నీరుకుళ్లలో పీఏసీఎస్ సీఈవో ఓదెల లక్ష్మయ్య, సంగెం మండలం పల్లార్‌గూడలో ఏవో యాకయ్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో బాబు, నెక్కొండ మండలం దీక్షకుంటలో ఏపీఎం శ్రీనివాస్, తిమ్మాపూర్‌లో నోడల్ అధికారి నాగనారాయణ, చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలో ఏపీఎం ఈశ్వర్, రాయపర్తి మండలం పెర్కవేడులో ఐకేపీ, శ్రీలక్ష్మి ప్రసన్న గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో గుగులోత్ కిషన్ నాయక్, హసన్‌పర్తి మండలం జయగిరిలో కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం ప్రకాశ్ ప్రారంభించారు.